

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్నశైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | ఆదివారం 04 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 14 | పేజీలు : 04, వెల రూ.2

ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

- ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు
- రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు.



మాస్కో: రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. మిగతా 2లో

దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

- దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు.
- దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం.



దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి మిగతా 2లో

చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది



- విజయవాడలో 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని ఉద్ఘాటన
- చంద్రబాబు అనుభవానికి యువ ఎమ్మెల్యేల బృందం తోడైందని వెల్లడి

ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అనే బలమైన సాఫ్ట్‌వేర్‌కు, యువతతో నిండిన చురుకైన హార్డ్‌వేర్ టీమ్ ఇప్పుడు అండగా నిలిచిందని, ఈ అరుదైన కలయికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026'లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, మిగతా 2లో

- ★ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ★మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి
- ★సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన
- ★డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది.
- ★పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- ★ హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.
- ★ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.
- ★ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి



డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మిగతా 2లో

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య 'అవినీతి' ఒప్పందం



- రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు.

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి మిగతా 2లో

స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను వినియోగించుకోవాలి

- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.
- గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మిగతా 2లో

రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది



రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు

నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకుండు

: హరీష్ రావు ఆసక్తికర ట్వీట్

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం మిగతా 2లో

స్థానిక ఎన్నికలపై జనసేన స్పీడప్.. త్వరలో కొత్త కమిటీల ప్రకటన

శ్రీసిటీ బాయిలర్ పేలుడు.. సేఫ్టీ ఆడిట్‌కు పవన్ కల్యాణ్ ఆదేశాలు

- పార్టీ బలం తెలుసుకున్నాకే అడుగులు
- సంస్థాగత నిర్మాణంపై నిర్ణయం
- జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలసన్నాహాలు, మిగతా 2లో

శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి



- నలుగురి మృతి అత్యంత విషాదకరం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి
- తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అమరావతి: తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మిగతా 2లో

- ➢ఆ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలి..
- ➢శ్రీసిటీలో ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- ➢పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి
- ➢ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ➢ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- ➢జయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు
- ➢పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు.
- ➢ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు
- ➢పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు

ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై

సీఎం స్పెషల్ ఫోకస్

అంబేద్కర్ కళావేదికలో పాన్ ఐఐటీ సమ్మిట్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు. మిగతా 2లో

భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు



- శ్రీసిటీలో జరిగిన ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమిగతా 2లో

ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ విషయాన్ని ప్రస్తావిస్తుంటారని తెలిపారు. గురువారం జరిగిన వాల్డాయ్ ఇంటర్నేషనల్ డిస్కషన్ క్లబ్ వార్షిక సమావేశంలో పుతిన్ మాట్లాడారు. "యుద్ధాలను ముగించడంపై ప్రధానమంత్రి మోదీ వైఖరి విషయానికి వస్తే.. మా ఇద్దరి మధ్య చాలా మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ఆయన నిరంతరం ప్రస్తావిస్తూ ఉంటారు. రష్యా--ఉక్రెయిన్ ఘర్షణ గురించి ప్రశ్నలు అడిగే ప్రపంచ నాయకుల్లో మోదీ ఒకరని నేను చెప్పగలను. మేము జరిపే ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ అంశాలను ప్రస్తావిస్తారు. ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తారు. పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో మోదీ వద్ద చాలా మంచి ఆలోచనలు ఉన్నాయి"అని పుతిన్ స్పష్టంచేశారు. అలాగే బుధవారం ఓ సదస్సులో పుతిన్ ప్రసంగించారు. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. భారతదేశం తన విస్తృతి, వైవిధ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తోందని అన్నారు. "ఈ విషయం చాలా తక్కువ మందికి తెలుసు. 150 కోట్ల మంది జనాభాలో 60 కోట్ల మంది భారతీయులు తమ మాతృభాష అయిన హిందీని మాట్లాడతారు. మిగిలిన వారు తమ మాతృ భాషలను మాట్లాడతారు. అయినప్పటికీ వారందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని మోదీ నాకు చెప్పారు. ఇది నిజంగా అద్భుతం, ప్రశంసనీయం. వైవిధ్యం, ఐక్యత ఎలా కలిసి ఉండగలవో చెప్పడానికి భారతీయ సంస్కృతిలో ఒక ప్రత్యేకత ఉంది. అది కచ్చితంగా ఒక ఉదాహరణగా నిలుస్తుంది. నిజంగానే మనం నేర్చుకోవాల్సిన విషయం"అని కొనియాడారు.

దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

ముగిసిన మరుసటి రోజే, ఆయన అహింసాత్మక పోరాట సిద్ధాంతం స్ఫూర్తితో రూపొందించిన ఈ ప్లాట్‌ఫారమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ప్రధాన లక్ష్యం

దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఒకే తరహా సమస్యలపై వేర్వేరు ప్రదేశాల్లో పోరాడుతున్న వ్యక్తులు, సంఘాలు ఒకరినొకరు గుర్తించి మద్దతు తెలుపుకోవడానికి ఇది సహాయపడుతుంది.'దేశంలో సత్యం, న్యాయం అణచివేతకు గురవుతున్న ప్రతి చోటా ప్రజలకు అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుడిగా నా బాధ్యత' అని రాహుల్ గాంధీ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. వీధిపోరాటాల నుంచి పార్లమెంట్ వరకు, అలాగే లేఖల ద్వారా బాధితులకు మద్దతుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీని మార్చడమే తమ ఉమ్మడి లక్ష్యమని అన్నారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు ఒక యంగ్ హార్డ్‌వేర్ టీమ్ అండగా ఉంది. మా శాసనసభ్యుల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారే. 25 మంది మంత్రులలో 17 మంది తొలిసారి మంత్రులయ్యారు. అనుభవజ్ఞమైన సాఫ్ట్‌వేర్‌కు, ఈ యువ, డైనమిక్ హార్డ్‌వేర్ కలయికే నేటి ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలన్నదే మా స్పష్టమైన విజన్" అని లోకేశ్ వివరించారు. 5 లక్షల మందికి పైగా ఐటీ గ్రాడ్యుయేట్లను కలిపే పాన్ ఐటీ సదస్సు ఏపీలో జరగడం ఆనందంగా ఉందన్నారు.అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్‌కు ఒక దశాబ్దం చాలని, ఆ స్వర్ణ దశాబ్దం మనదే కావాలని ఆకాంక్షించిన లోకేశ్, దీనికి తమ ప్రభుత్వం 'మై' మంత్రాన్ని అనుసరిస్తోందని తెలిపారు. "మొదటిది స్పీడ్ (వేగం), రెండోది సర్వీస్ (సేవ), మూడోది స్టెబిలిటీ (స్థిరత్వం). ప్రజలు మాకు ఇచ్చింది ఐదేళ్ల సమయం. ఈ సమయంలోనే ఫలితాలు చూపించాలి. కేవలం ఎంఓయూలు కుదుర్చుకుని వాటిని మర్చిపోయే రకం మాది కాదు. ప్రాజెక్టులకు వాస్తవ రూపమిచ్చి ఉద్యోగాలు సృష్టించాలన్న తపన మాది. పరిశ్రమదారులను మేము 'జాతి నిర్మాణకర్తలు'గా భావిస్తున్నాం. వారితో కలిసి పనిచేస్తూ, ప్రపంచ స్థాయి పాలన అందించడమే మా సేవా దృక్పథం. ఇక మూడోది స్థిరత్వం. మా పాలసీలు కాలపరీక్షను, రాజకీయ మార్పులను తట్టుకుని నిలబడేలా ఉంటాయి" అని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా, గత కేసులన్నింటినీ ఎ×ా× ద్వారా విశ్లేషించి, న్యాయపరమైన చిక్కులు రాకుండా 16,000 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చేపట్టామని గుర్తుచేశారు.కేవలం కాగితాలపై హామీలు కాకుండా, వాస్తవంగా అమలవుతున్న ప్రాజెక్టుల గురించి లోకేశ్ సవివరంగా మాట్లాడారు. "ఏపీలో నమో అంటే నాయుడు జీ, మోదీజీ జోడీ. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే పనులు వేగంగా జరుగుతున్నాయి.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య 'అవినీతి' ఒప్పందం

సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పి అరెస్టులు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ.. నేటికీ ఒక్క కేసులోనూ అరెస్టు చేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద జీవో 317ను బీజేపీతో పాటు ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకించారని, దానికి ప్రత్యామ్నాయంగా తెచ్చిన జీవో 190ని సైతం సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు. జీవో 190 పరిధిలో దాదాపు 4,000 మందికి బదిలీలు/డిప్యుటేషన్లు రావాల్సి ఉండగా, 100 నుంచి 200 మందికి మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. దీనిపై గాంధీభవన్ ఎదుట ఆందోళన చేపట్టిన ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే 'రైతు భరోసా' నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం సందర్భంగా బీజేపీ స్టేట్ సినిమా సెల్ కో-కన్వీనర్ వైభవ్ సూర్య ఆధ్వర్యంలో టీవీ నటులు స్వర్ణలత, లక్ష్మణ్, సీనియర్ కెమెరామెన్లు సురేష్, మహేష్ బీజేపీలో చేరారు.తెలంగాణలో అధికార కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' నడుస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. మొన్న సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ మంత్రులు, కుటుంబీకుల ఆస్తులపై ఆరోపణలు చేస్తే దానికి ప్రతిగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అవినీతిపై ఆరోపణలు చేసుకుంటున్నారే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు.

శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి

మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అత్యుత్తమ వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిర్లక్ష్యం లేదా భద్రతా ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. దర్యాప్తు నివేదికను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు.అలాగే శ్రీసిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో బాయిలర్లు, ఇతర ప్రమాదకర పరికరాల భద్రతా ప్రమాణాలపై తక్షణ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడకుండా, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి పరిశ్రమలో భద్రతా ఆడిట్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలవాలని కోరారుపారిశ్రామిక రంగ న్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేస్తూ.. యువతలో వ్యవసాయ నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా మదనపల్లెలో ఐఎస్ఏ ఏర్పాటవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జీహెచ్‌హెచ్, ఐఎ?సఏ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో దేశంలోనే తొలిసారిగా ఐఎన్‌బీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు గాంధీ జయంతి రోజున రాయలసీమలో ఐఎస్ఏకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాయలసీమను దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకమైన 'పవర్ హౌస్ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. ఇటీవల ప్రధాని 'మన్ కీ బాత్'లో రాయలసీమకు చెందిన యువ రైతు వాసుదేవరెడ్డి గురించి ప్రస్తావించారని గుర్తుచేశారు.

భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు

శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు శ్రీ వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, తగిన సహాయం అందించాలని శ్రీ వైయస్ జగన్ కోరారు.భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించటంపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణమని ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన భారత మహిళా హాకీ జట్టుకు అభినందనలు. డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను 1--0తో ఓడించి.. 44 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణం. ఆద్యంతం అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించిన భారత జట్టు.. ముఖ్యంగా డిఫెన్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచింది. కీలక సమయంలో కెప్టెన్ సవితా పునియా పెనాల్టీ స్ట్రోక్‌ను అద్భుతంగా అడ్డుకోవడం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ విజయంతో 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు భారత్ నేరుగా అర్హత సాధించడం మరింత ఆనందదాయకం. దేశం గర్వించేలా చేసిన భారత క్రీడాకారిణులందరికీ అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని పోస్టు చేశారు.

పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు.విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో ఈరోజు (శనివారం) వీఐ=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు.

ఆస్పత్రులనూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఇవాళ సీఎంవో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన.. ఆస్పత్రుల నిర్మాణాలు, సిబ్బంది నియామకాలు, సీజనల్ వ్యాధుల కట్టడి, రాబోయే గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఆస్పత్రుల పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణాలను కూడా నిర్ణీత గడువులోగా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రులు పూర్తయ్యేలోపే అక్కడ అవసరమైన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియను ముందస్తుగా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రులకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల (వీవఎఅఘిశ్రీ జుఅబఅజూఎవత్) కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఇక జిల్లాల్లో కలెక్టర్లు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విధిగా పర్యటించాలని తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై సీఎం స్పెషల్ ఫోకస్

పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు.ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు. ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు.పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు.ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్‌ను కూడా సందర్శించారు. నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎంకు సదరు సంస్థ ప్రతినిధులు వివరించారు. స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమల్లో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ చిన్నారులు ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు. చిన్నారులతో కలిసి సీఎం చంద్రబాబు గ్రూప్ ఫొటో దిగారు.తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాయిలర్ పేలిన సమయంలో ఘటనా స్థలంలోనే ఇద్దరు చనిపోయారని, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స కొనసాగుతోందని వివరించారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు.సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్ పై సంతకం చేసిన సీఎం వివిధ స్టార్టప్ లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను పరిశీలించిన ముఖ్యమంత్రి.పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు.సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు.ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం.ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు.నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎం వివరించిన సదురు సంస్థ ప్రతినిధులు.స్వర్ణాంధ్ర-10 సూత్రాల అమలులో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను సీఎంకు వివరిస్తూ ప్రజెంట్ చేసిన చిన్నారులు. చిన్నారులను అభినందించిన ముఖ్యమంత్రి.. చిన్నారులతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన సీఎం చంద్రబాబు.స్వచ్ఛాంధ్ర సాధన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతోనే అది ఉద్యమంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రత నుంచి ఇల్లు, పాఠశాల, కార్యాలయం, గ్రామం, పట్టణం వరకు ప్రతి స్థాయిలో మార్పు రావాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టేషన్లు, రైతు బజార్లు, పరిశ్రమలు, స్వచ్ఛతపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను స్వచ్ఛ అవార్డులతో సత్కరిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి, పాఠశాలకు, గ్రామ పంచాయతీకి, మున్సిపాలిటీకి స్వచ్ఛత ఆధారంగా ర్యాంకులు ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే విధానాన్ని అవలంభించాల్సార్రు.రాష్ట్రంలో ఇంకా సుమారు 8లక్షల టన్నుల చెత్త తొలగించాల్సి ఉందని సీఎం తెలిపారు. జీరో గార్బేజ్ లక్ష్యాన్ని చేరుకునే వరకు అధికారులను వెంటాడతానన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు అమలు చేద్దామన్నారు. ఏటా అక్టోబరు 2 తేదీన నెట్‌జీరో, స్వచ్ఛతపై పనిచేసినవ్యక్తులు, సంస్థలకు అవార్డులు ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం స్వచ్ఛతా వారియర్లు, ఎన్జీవో సంస్థలకు స్వచ్ఛాంధ్ర-2026 అవార్డులను ముఖ్యమంత్రి ప్రదానం చేశారు.స్వచ్ఛ కాలనీలు, అసోసియేషన్లు, సంస్థలకు ఈ అవార్డులు దక్కాయి. నెట్‌జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ, ఐఐటీ కాన్పూర్ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో చెత్త సమస్య పరిష్కారానికి సీఎం శాశ్వత ప్రణాళిక రూపొందించారని మంత్రి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి స్వచ్ఛాంధ్ర అవార్డు గ్రహీతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.వేతన సవరణ కమిషన్ కాలపరిమితిని ఆరు నెలలకు కుదించాలని బహుజన్ టీచర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతి రామారావు, చిట్టేటి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 11వ పీఆర్‌సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయ్యిందన్నారు. అందువల్ల ఆరు నెలల్లో కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఆసియా క్రీడలు 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించి, మరోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది.

స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు

స్వచ్ఛ ధర్మవరం కోసం అందరూ భాగస్వాములు కావాలి



ధర్మవరం, దరువు న్యూస్: గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించి ధర్మవరాన్ని స్వచ్ఛ ధర్మవరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.గాంధీ జయంతి సందర్భంగా ధర్మవరం కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా--2026 కార్యక్రమంలో మంత్రి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రత పనుల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిశుభ్రతే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అన్నారు. స్వచ్ఛత ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రజా ఉద్యమంగా మారాలని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి--పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు.ధర్మవరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాల వారు భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.సమష్టి కృషితోనే స్వచ్ఛ ధర్మవరం లక్ష్యాన్ని సాధించగలమన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, స్థానిక బీజేపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు-- 2026



అనంతపురం, దరువు న్యూస్: అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు--2026 జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ తదితరులు హాజరయ్యారు.జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాల్లో విశేష ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, ఎన్జీవోలు, వివిధ శాఖల అధికారులు, వ్యక్తులను 22 కేటగిరీల్లో ఎంపిక చేసి 71 మందికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు అందజేశారు. గత ఏడాది నిర్వహించిన కార్యక్రమాల ఆధారంగా స్వీయ నామినేషన్లు స్వీకరించి, థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం విజేతలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, రాబోయే మూడు, నాలుగు నెలల్లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. క్యూ.ఆర్. కోడ్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ విధానాన్ని మెరుగుపరచనున్నట్లు తెలిపారు.పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి పేర్కొన్నారు.తడి, పొడి చెత్తను వేరు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్సీ అవార్డు విజేతలకు పురస్కారాలు అందజేసి అభినందించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



పుట్టపర్తి దరువు న్యూస్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, కలెక్టర్ శ్యాంప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, కార్యదర్శి బాబు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు మురళీకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు లెక్కల హరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకల



పుట్టపర్తి, దరువు న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది గాంధీజీకి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, క్రమశిక్షణ, సేవా స్ఫూర్తి వంటి గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు.సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో నిజాయితీ, అంకితభావంతో పనిచేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఏవో వేణుగోపాల్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బీ సీఐ రాఘవన్, ఆర్ఐ మహేష్, ఆర్ఎస్ఐలు వీరన్న, కృష్ణానాయక్‌తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాదచారులకు రోడ్డు భద్రతపై అవగాహన



లేపాక్షి, దరువు న్యూస్: జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు లేపాక్షి పోలీసుల ఆధ్వర్యంలో ఎన్‌హెచ్-544ఈ రహదారి పక్కన ఉన్న పార్కులో వాకర్స్‌కు రోడ్డు భద్రత, నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జనార్ధన్ వాకర్స్‌తో మాట్లాడి సురక్షితంగా నడవాల్సిన విధానాలు, చైన్ స్నాచింగ్ తదితర నేరాల నివారణపై సూచనలు చేశారు.నడిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను బహిరంగంగా ప్రదర్శించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వీలైనంత వరకు నిర్దేశిత వాకింగ్ ప్రాంతాలను వినియోగించాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవలను వినియోగించుకోవాలని సీఐ జనార్ధన్ సూచించారు.

జాతిపితకు ఎంపీ అంబికా, ఎమ్మెల్సీ రమా ఘన నివాళి



అనంతపురం దరువు న్యూస్:మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా అనంతపురం క్లాక్ టవర్ సమీపంలో, కొత్త ఊరు కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీ అంబికా, ఎమ్మెల్సీ రమా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొత్త ఊరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మచ్చా నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గాంధీజీ అహింస, సత్యం, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. గాంధీజీ ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయని, ఆయన ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు.

ఫ్రూట్ బౌల్ హబ్‌గా రాయలసీమ





పుట్టపర్తి, దరువు న్యూస్: రాయలసీమను ప్రపంచ స్థాయి ఫ్రూట్ బౌల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలు చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. లక్ష కోట్ల పెట్టుబడులతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేయడం ద్వారా సత్యసాయి జిల్లా ఉద్యాన రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పుట్టపర్తి సాయి ఆరామంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యానవన ఎగ్జిబిషన్‌ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు.కార్యక్రమంలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం, పంటల నిల్వ, శీతల గిడ్డంగులు, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, రవాణా వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో హార్టికల్చర్‌కు సంబంధించి రూ.200 కోట్లకు పైగా నిధులు మంజూరవుతున్న నేపథ్యంలో ఉద్యాన రైతాంగానికి మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమను కరువు ప్రాంతం నుంచి కర్షక ప్రాంతంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.కృష్ణా జలాలతో పాటు ఉద్యాన రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ద్వారా సీమ రైతులకు కొత్త మార్కెట్లు, ఆధునిక సాగు పద్ధతులు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.రాయలసీమను ఫ్రూట్ బౌల్ హబ్‌గా అభివృద్ధి చేయడం రైతాంగానికి కొత్త అవకాశాలకు దారితీస్తుందని అన్నారు.

మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన



పుట్టపర్తి, దరువు న్యూస్: జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాగరాజుపల్లి గ్రామంలో మహిళలు, చిన్నారుల భద్రత, నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీజీఆర్ఎస్ సీఐ బొజ్జప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ బొజ్జప్ప మాట్లాడుతూ పోక్సో చట్టం, బాల్య వివాహాలు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎన్‌డీపీఎస్ చట్టం, ర్యాగింగ్, మైనర్లు వాహనాలు నడపడం, చైన్ స్నాచింగ్, సైబర్ నేరాలపై వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో పుట్టపర్తి రూరల్ ఏఎస్ఐ గౌరీశంకర్, మహిళా శక్తి బృంద సభ్యులు, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా గ్రీవెన్స్

ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, దరువు న్యూస్: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.పుట్టపర్తిలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ, పింఛన్లు, తాగునీరు, గృహ నిర్మాణం, విద్యుత్ తదితర సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను టీడీపీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ ఎదుగుదలను..

అడ్డుకుంటున్నది వైసీపీనే

వైసీపీ కుట్రలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు రాజకీయ ప్రధాన్యత కల్పిస్తామన్న సునీత



అనంతపురం, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని అడ్డుకునేందుకు వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల బీసీ వ్యతిరేక విధానాలను, వారి ద్వంద్వ వైఖరిని ఘాటుగా విమర్శించారు. తాజా పరిణామాలపై ఆమె ఒక ప్రకటన ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు. బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలనే ఏకైక ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు ఇస్తూ జీవో నెం.105, 1065 జారీ చేశారన్నారు. అయితే, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకూడదని, బీసీలకు ఈ రిజర్వేషన్ దక్కకూడదని వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుపడటం అత్యంత హేయమైన చర్య అని విమర్శలు చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో 34శాతం రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తే, కనీసం సుప్రీంకోర్టుకు కూడా వెళ్లకుండా బీసీలకు ద్రోహం చేశారన్నారు. దానివల్ల స్థానిక సంస్థల్లో ఏకంగా 16,800 మంది బీసీ సోదరులు తమ పదవులను కోల్పోయారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం ఆ పదవులను పునరుద్ధరిస్తుంటే ఓర్వలేక కోర్టుల ద్వారా అడ్డుకుంటున్నారన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి మా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి బీసీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూసే దౌర్భాగ్య సంస్కృతి వైసీపీదన్నారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే కుట్రపూరిత అజెండాతోనే ఆ పార్టీ నేతలు పనిచేస్తున్నారన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా బీసీలకు దక్కాల్సిన సామాజిక న్యాయాన్ని, రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించి తీరుతామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

పెనుకొండ సబ్‌డివిజన్ పరేడ్ గ్రౌండ్ ప్రారంభం

- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- ఘనంగా 'ఆపరేషన్ త్రిశూల్' అవగాహన సదస్సు
- హాజరైన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్



పెనుకొండ అక్టోబర్ 3, దరువు న్యూస్ :

సమాజాన్ని వేధిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారిని తరిమికొట్టి జీరో డ్రగ్స్ సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. యువత, విద్యా ర్థుల భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పెనుకొండలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను శనివారం మంత్రి సవిత ప్రారంభిం చారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆపరేషన్ త్రిశూల్-అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్' అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్‌లతో కలిసి పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలి : విద్యార్థులు చెడు వ్యసనాలకు, సెల్‌ఫోన్ అతి వినియోగానికి దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. పరిమితంగా సెల్‌ఫోన్ వినియోగిస్తూ చదువు, క్రీడలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థాని కంగా పారిశ్రామిక అభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, వాటిని అందిపుచ్చుకునేలా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎక్కడైనా తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు.

మహిళల భద్రత అందరి బాధ్యత : మహిళలకు భద్రత, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని మంత్రి సవిత అన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యత ఇస్తోందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ గ్రౌండ్ : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. గతం లో ముళ్లకంపలు, పాములు, పిచ్చిగడ్డితో నిరు పయోగంగా ఉన్న స్థలాన్ని శుభ్రం చేసి పెను కొండ సబ్‌డివిజన్ పరిధిలో పరేడ్ గ్రౌండ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ మైదానం పోలీసుల పరేడ్‌లకే పరిమితం కాకుండా స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, సరస్వతీ స్కూల్ విద్యార్థులు, కోట వీధి నివాసితులు, ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే ప్రజలకు బహుళ ప్రయోజనకర కమ్యూనిటీ గ్రౌండ్‌గా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ మైదానాన్ని తమ సొంత మైదానంగా భావించి చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నేరాల నియంత్రణకు 'ఆపరేషన్ త్రిశూల్' పేరుతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం, మహిళలపై నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

పిల్లల క్రీడలకు మైదానం ఎంతో ఉపయోగకరం : పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ లైటింగ్, రైతు బజార్, ఆసుపత్రి అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. పిల్లల ఆటపాటలు, శారీరక వికాసానికి పరేడ్ గ్రౌండ్ ఎంతో ఉపయోగప డుతుందని అన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్ర మణలకు గురికా కుండా వాటిని పిల్లల క్రీడలు, కమ్యూనిటీ అవ సరాల కోసం వినియో గించేలా పోలీస్ శాఖ సహకారంతో మరిన్ని మైదానాలను అభివృద్ధి చేస్తామని తెలి పారు. స్థానికులు మైదానాన్ని క్రమశిక్షణతో వినియోగించుకోవడంతోపాటు పరిశుభ్రంగా కాపాడు కోవాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కోరారు.

అత్యవసర సమాచారం కోసం 112 : మహిళలు, ప్రజల రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయాలని అధికా రులు సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం, ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1972ను వినియోగించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, పెనుకొండ డీఎస్పీ శివ ప్రసాద్, సిఐ శేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఆర్‌డీటీ సేవలు మరువలేనివి





- కరువు ప్రాంతమైన రాయలసీమకు ఆర్‌డీటీ కల్పవృక్షం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- విద్యార్థుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

పుట్టపర్తి, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

రాయలసీమ ప్రాంతంలో విద్యాభి వృద్ధితోపాటు పేదలు, మహిళలు, చిన్నారులు, రైతులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ఆర్‌డీటీ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివ ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రజలకు ఆర్‌డీటీ ఒక కల్పవృక్షంలా అండగా నిలుస్తోందని కొనియాడారు. బీడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆర్‌డీటీ సహకారంతో విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు విద్యను కొనసాగించేందుకు ఆర్‌డీటీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైన దని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా విద్యార్థుల పాఠశాల హాజరు పెరగడంతోపాటు చదువుపై ఆసక్తి పెరుగుతుం దని తెలిపారు. ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ మంజూరు విషయంలో అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతోపాటు ఉమ్మడి అనంత పురం జిల్లాకు చెందిన ఇతర ప్రజాప్రతి నిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కృషి చేయడంలో తాను భాగస్వామి కావడం అదృ ష్టంగా భావిస్తున్నానని పల్లె సింధూరారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఆర్‌డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ మంజూరు కావడం సంతోషకరమ న్నారు. సంస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యారంగంలో మార్పులు తీసుకురా వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థుల సంక్షే మానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు నాణ్యమైన దుస్తులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. పేదల అభ్యున్నతి, మహిళా-శిశు సంక్షేమం, నీటి సంరక్షణ, పండ్ల తోటల పెంపకం, ఆరోగ్య భద్రత, జీవనోపాధుల కల్పన వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ సంస్థ చేస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్, మంచు ఫెర్రర్, విశాల ఫెర్రర్‌తో పాటు సంస్థ ఉద్యోగులు, సిబ్బందిని అభినందించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రగతిలో ఆర్‌డీటీ సంస్థ పాత్ర ఎంతో కీలకమన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతాల్లో విద్య, వైద్యం, నీటి సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో సంస్థ అందిస్తున్న సేవలు వేలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని తెలిపారు. గతంలో తాము కూడా అనేక ఇబ్బందుల మధ్య చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగామని గుర్తుచేశారు. విద్యను సద్వినియోగం చేసుకుంటే ఎక్కడైనా రాణించవచ్చని, ఉన్నత లక్ష్యాలను సాధించవ చ్చని విద్యార్థులకు సూచించారు. ఆర్‌డీటీ అందించిన సైకిళ్లు పేద విద్యార్థులకు ఎంతో ఉప యోగకరమని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. బీడుపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని ప్రధానో పాధ్యాయులు గోపాల్ నాయక్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రహరీ గోడ నిర్మా ణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మేడిపల్లి ప్రభుత్వ పాఠశా లలో సుమారు 68 మంది విద్యార్థులకు ఆర్‌డీటీ సంస్థ రూ.4లక్షల వ్యయంతో అందించిన సైకిళ్ల ను ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, డీఈఓ కిష్టప్ప, ఆర్‌డీటీ ప్రతినిధులు మోహన్ మురళి, హను మంతప్ప, సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ బోయ రామాంజనేయులు, స్కూల్ కమిటీ చైర్మన్ తిరుమలేశు, వైస్ చైర్మన్ లావణ్యభాయి, ఎంఈఓ అబ్దుల్ మాలిక్, మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, ఆర్‌డీటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్య కర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

20 ఏళ్ల పాత్రికేయ సేవలకు ఘన సత్కారం

ధర్మవరం సీనియర్ జర్నలిస్టులు బి.వెంకటేశ్వర చౌదరి, జయరామిరెడ్డిలకు ఆత్మీయ సన్మానం



ధర్మవరం అక్టోబర్ 03, దరువు న్యూస్ :

రెండు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో సేవలందిస్తున్న ధర్మవరం సీని యర్ పాత్రికేయులు బి. వెంకటేశ్వర చౌదరి (మనం), జయరామిరెడ్డి (సాక్షి)లకు జర్న లిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వ హించారు. జాప్ యూనియన్ ధర్మవరం శాఖ, శ్రీ సత్యసాయి జిల్లా శాఖల సహకారంతో ఫిబ్రవరి 27, 2026న ధర్మవరంలోని ఎన్‌జీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆత్మీయ సన్మాన జ్ఞాపికలను అందజేశారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఆరోజు జరిగిన కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన సీనియర్ పాత్రికేయులు బి.వెంకటేశ్వర చౌదరి, జయరామిరెడ్డిలకు శనివారం ధర్మవరంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో సన్మాన జ్ఞాపికలను అందజేశారు. జాప్ అధ్యక్షుడు ఆది వారి చేతుల మీదుగా జ్ఞాపికలను అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు, జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు సీనియర్ పాత్రికేయుల సేవలను అభినందించారు. రెండు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో కొనసాగుతూ సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో వారు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పాత్రికేయులు రమేష్ నాయుడు, ప్రశాంత్ కుమార్ రెడ్డి, హెచ్ఎంఆర్ రమణ, వీర నారప్ప తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

- దేవస్థానశీ అర్చకులు హరీష్ బట్టర్



అమరాపురం, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వేలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి వారికి భాద్ర పద మాసం సందర్భంగా శనివారం విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకాలు, పంచామృతభిషేకం జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి, స్వామి వార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి పూజలు జరిపి భక్తులు భక్తి శ్రద్ధలతో పల్లకితో ప్రాకారోత్సవం నిర్వహించి భక్తులు తమ మొక్కుబడి తీర్చుకున్నారు. స్వామి వారి ఉత్సవ మూర్తులతో గర్భగుడి చుట్టూ ప్రదిక్షణలు చేస్తే భక్తులు కోరిన కోర్కెలను స్వామి వారు తప్పకుండ తీరుస్తారన్న భక్తుల అపార నమ్మకం. ప్రా కారోత్సవం అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేశారు. దేవాలయం అభివృద్ధికమిటి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానోహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంతావాసులే కాక, కర్నాటక, ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ మారుతి జీయర్ దాస్ స్వామికి ఘన స్వాగతం

మదకశిర, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు అంతర్వేది ఆశ్రమ పిఠాదిపతులు శ్రీ మారుతి జీయర్ దాస్ స్వామీజికి భూమానందశ్రమం పిఠాదిపతులు డాక్టర్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో భక్తులు కుంబాభిషేఖంతో ఘన స్వాగతం పలికారు. మదకశిర పట్టణ సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానందశ్రమంనకు శ్రీ మారుతి జీయర్ దాస్ స్వామీజీ శనివారం విచ్చేసారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు, భక్తులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరు అంతర్వేది స్వామీజీ ఆశ్రమంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం భూమానందశ్రమం పిఠాదిపతులు, ప్రముఖ వాస్తు పండిత్ చందక చర్ల ధనుంజయ స్వామికి అంతర్వేది ఆశ్రమం పిఠాది పతి శ్రీ మారుతి జీయర్ దాష్ శాలువా కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్వేది స్వామీజీ మాట్లాడుతూ.. డాక్టర్ ధనుంజయ స్వామీజీ సేవలను కొనియాడారు. అనంతరం వారు భక్తులతో కలసి శ్రీ అన్నపూర్ణేశ్వరి భోజన శాలలో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు, శిష్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్

ఏర్పాటుకు కృషి

- రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్



మదకశిర, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

రాయలసీమలో రూ.లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో దేశంలోనే అతి పెద్ద ఉద్యాన క్షేత్రంగా రాయలసీమలో శ్రీకారం చుట్టడం రైతన్నల అదృష్టమని రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ తెలిపారు. శనివారం విలేకరులతో అయన మాట్లాడుతూ.. రాళ్లసీమగా పిలవబడిన రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు.రూ లక్ష కోట్లతో రాయలసీమలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ను ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాయలసీమలోని మదనపల్లెలో సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన విషయం తెల్సిందేనన్నారు. 13 జిల్లాల్లో 201 క్లస్టర్లులో ఈ హబ్ ద్వారా 14.41లక్షల హెక్టార్లకు ఉద్యాన సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వచ్చే మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించడం మనందరి అదృష్టమన్నారు. రూ.26వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులు, హబ్‌కు అనుబంధంగా రాయలసీమలోని 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేం దుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోడ్లు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పా టుతో రైతు పంటలను వృథాను కాకుండా అరికట్టేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతగానో దోహద పడు తుందన్నారు. రాయలసీమకు సాగు, తాగునీరు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబులకే దక్కిం దన్నారు. మదకశిరకు, కుప్పానికి, పులివెందులకు కృష్ణా జలాలు తెచ్చింది చంద్రబాబు నాయుడునని అయన గుర్తుచేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సీమకు చేసిందేమీ లేదన్నారు. పోలవరం పూర్తయితే ప్రతి ఎకరాకు నీరిస్తామని సీఎం స్పష్టం చేశారన్నారు. రాబోయే రెండున్నరేళ్లలో రాయలసీమ దేశంలోనే అతిపెద్ద వ్యవసాయ క్షేత్రంగా మారబోతోందని చైర్మన్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రక నిర్ణయం తీసుకున్న సీఎం, డిప్యూటీ సీఎంకు రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రైస్తవ మైనారిటీల కోసం 'రిఫార్మ్ ఉత్సవ్'

మైనారిటీల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే ధ్యేయం

- విజయవాడలో అక్టోబర్ 8న తొలిసారిగా ఎన్ఎండీఎఫ్‌సీ ద్వారా బెట్రీచ్ ప్రోగ్రామ్
- భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు



అనంతపురం, అక్టోబర్ 03, దరువు న్యూస్ :

కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అనుబంధమైన 'నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్, ఫైనాన్స్ కార్పొరేషన్' (ఎన్ఎండీఎఫ్‌సీ) ఆధ్వర్యంలో అక్టోబర్ 8న మైనారిటీల కోసం 'రిఫార్మ్ ఉత్సవ్' భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఈటె స్వామిదాసు తెలిపారు. తొలిసారిగా విజయవాడలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'రిఫార్మ్ ఉత్సవ్' నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు శనివారం అనంతపురం జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నతమైన ఉద్దేశ్యంతో సంక్షేమ పథకాలను, తక్కువ వడ్డీతో కూడిన రాయితీ రుణాలను అందిస్తున్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సరైన సమాచారం లేకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఈ అవకాశాలను అందుకోలేకపోతున్నారన్నారు. ఈ లోటును భర్తీ చేయడమే లక్ష్యంగా 'రిఫార్మ్ ఉత్సవ్' నిర్వహించడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మైనారిటీ మహిళల ఆర్థికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు, విద్యార్థుల ఉన్నత చదువులకు లభించే వివిధ ప్రభుత్వ రుణాలు, శిక్షణా కార్యక్రమాలపై ఎన్ఎండీఎఫ్‌సీ తరపున జాతీయ స్థాయి అధికారులు నేరుగా అవగాహన కల్పిస్తారని తెలిపారు. లబ్ధిదారులకు, ప్రభుత్వా నికి మధ్య ఇదొక వారధిలా పనిచేస్తుందన్నారు. విజయవాడలో అంబేద్కర్ కళా వేదికలో జరగబోయే ఈ మెగా అవగాహన సదస్సుకు రాష్ట్రంలోని క్రైస్తవ మైనారిటీ సోదర సోదరీమణులు, నిరుద్యోగ యువతీ యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు అందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఈటె స్వామిదాసు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణావకాశాన్ని క్రైస్తవ మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకుని, ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.